TELUGU NEWS TIMES

# తెలుగు న్యూస్ టైమ్స్

జాతీయ దిన పత్రిక

9043514736, 9840467131


J.M.Nayudu
Cell: 91 9840066999
SCCI
Sai Charan Comfort Inn
(Luxury Service Apartments)
Plot No. 1286 & 1345, 5th Street, Golden Colony,
Anna Nagar West Extn., Mugappair, Chennai-50.
Mobile : +91 9840089859, E-mail : saicomfortinn@gmail.com

చెన్నై | సంపుటి : 03 | సంచిక : 359 | గురువారం 24 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సిహెచ్. ముకుందరావు | పేజీలు : 04 | వేల : 03 | ONLINE E- PAPER

# పాక్ పై పంచ్

## సింధు జలాల ఒప్పందం నిలిపివేత



- పాక్ పౌరులకు భారత్‌లోకి నో ఎంట్రీ
- సార్క్ వీసాలన్నీ రద్దు
- 48గంటల్లోగా పాక్ పౌరులు దేశం విడిచి వెళ్లాలని ఆదేశం
- వాఘా సరిహద్దు చెక్‌పోస్టు మూసివేత
- దౌత్యకార్యాలయ సిబ్బంది 55 నుంచి 30కి కుదింపు
- నేడు అఖిలపక్ష సమావేశం
- పహల్‌గామ్ ఉగ్రదాడి పాక్ పన్నాగమేనని భారత విదేశాంగశాఖ ప్రకటన
- ఉగ్రదాడి అనంతరం హుటాహుటిన ఢిల్లీకి చేరిన ప్రధాని
- విమానాశ్రయంలోనే ఉన్నతాధికారులతో సమీక్ష
- సాయంత్రం ప్రధాని మోడీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ
- ఉగ్రవాదులకు అండగా నిలిచిన దాయాదిపై పాంచజన్యం పూరించిన ఎన్‌డిఎ ప్రభుత్వం
- ఐదు కీలక నిర్ణయాలతో పాకిస్థాన్‌కు షాక్
- పహల్‌గామ్ రక్తపుటేరుల్లో కన్నీటి జలధారలు
- కొత్త జంటల్లో అంతులేని విషాదం నింపిన ఘటన
- పర్యాటకులను రక్షించబోయి బలైన హార్స్ రైడర్
- పహల్‌గామ్ చేరుకున్న ఎన్‌ఐఎ బృందం
- ఉగ్రవాదుల దాడితో కశ్మీర్‌ను వీడుతున్న పర్యాటలకులు
- భారత్‌కు అండగా నిలిచిన ప్రపంచ దేశాలు

**వహల్మ్ ఉగ్రఘటనపై భారత్ భగ్గుమన్నది. సీమాంతర ఉగ్రవాదానికి ఊతమిస్తున్న దాయాది పాకిస్తాన్ పాంచజన్యం పూరించింది. ప్రధాని నేతృత్వంలో జరిగిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఐదు కీలక నిర్ణయాలు 8 తీసుకున్నది. సీమాంతర ఉగ్రవాదాన్ని అసివేసే వరకు సింధూ నది జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. పహల్గా మ్ ఘటన వెనుక పాక్ ప్రమేయం ఉందని భారత విదేశాంగశాఖ నిర్ధారించింది. 26మంది ప్రాణాలను –బలిగొన్న ముష్కరుల కోసత కర్మీర్ లో నేట ముమ్మరంగా సాగుతోంది. ఈ ఘటనలో. ఆప్తులను కోల్పోయిన వారి కోదనలు మిన్నంటుతున్నాయి. ఉగ్రఘటనను ఖండిస్తూ దేశవ్యాప్తంగా వికసిన ప్రదర్శనలు హోరెత్తాయి. కశ్మీర్ లో అన్ని పక్షాలు బంద్ లో పాల్గొని ఉగ్రమలనను నిరసించాయి.**

కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రదాడిని భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. దాడి వెనుక ఉన్న పాకిస్థాన్‌తో సంబంధాలపై అత్యంత కఠిన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్ దాహార్తిని తీర్చే సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసేసింది. వాఘా–అట్టారీ సరిహద్దును తక్షణం మూసివేసింది. పాక్ జాతీయులకు భారత్‌లోకి ప్రవేశాన్ని నిషేధించడంతోసహా మరిన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆయన నివాసంలో బుధవారం సాయంత్రం 'భద్రతపై క్యాబినెట్ కమిటీ (సీసీఎస్)' సమావేశమైంది. ఉగ్రదాడిని తీవ్రపదజాలంతో ఖండించింది. దాడిలో మృతి చెందినవారి కుటుంబాలకు సానుభూతి తెలిపింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. పహల్గాంలో పర్యటించి వచ్చిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా.. అక్కడి పరిస్థితి గురించి భేటీలో వివరించారు.



# వాళ్లు పాకిస్థానీలే

- పహల్గాం దాడి ఉగ్రవాదుల్లో ఐదుగురు ఆ దేశస్థులే..
- వారి భాష ఆధారంగా గుర్తింపు
- దాడిలో పాల్గొన్నది ఏడుగురు..
- అందులో ఇద్దరు స్థానికులు
- మొత్తం 70 రౌండ్ల కాల్పులు
- దర్యాప్తు బృందాల వెల్లడి..
- ఉగ్రవాదుల ఊహాచిత్రాలను విడుదల చేసిన పోలీసులు
- నిఘా వర్గాలు హెచ్చరించినా.. భద్రతా దళాల వైఫల్యం వల్లే ఉగ్ర దాడి?
- కశ్మీర్‌లో 56 మంది విదేశీ ఉగ్రవాదులు..
- అత్యధికులు లష్కరే ముష్కరులే!

జమ్మూకశ్మీరులోని పహల్గాంలో పర్యాటకులపై దాడి పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాదుల పనేనని దర్యాప్తు సంస్థలు తేల్చాయి. దాడి సమయంలో ఉగ్రవాదులు మాట్లాడిన భాష, యాస ఆధారంగా ఈ నిర్ణయానికి వచ్చాయి. ఈ దాడిలో మొత్తం ఏడుగురు ఉగ్రవాదులు పాల్గొనగా వాళ్లల్లో ఐదుగురు పాకిస్థానీలు, ఇద్దరు స్థానికులు(కశ్మీరీలు) ఉన్నట్టు గుర్తించాయి. ఉగ్రదాడి నుంచి తప్పించుకున్న వారు, ప్రత్యక్ష సాక్షులతో మాట్లాడిన దర్యాప్తు అధికారులు.. ఉగ్రవాదులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించారు. ఈ క్రమంలో దాడి సమయంలో ఉగ్రవాదుల్లో కొందరు మాట్లాడిన భాష, ఉపయోగించిన యాస పాకిస్థాన్‌లో మాత్రమే మాట్లాడేవిగా గుర్తించారు.





# టార్గెట్ హిడ్మా

- ఆఖరి యుద్ధానికి పోలీస్, మావోయిస్టులు
- కర్రె గుట్టలను వే దికగా
- మోహరించిన రెండు వర్గా లు
- ఎప్పుడేం జరుగుతుందో టె న్షన్ టెన్షన్‌గా
- కర్రెగుట్టల్లో మందుపాతరలు ఉ న్నట్లు ప్రకటించిన మావోయిస్టులు
- మావోయిస్టులు ప్రకటించిన పది రోజుల తరువా త ఈ భారీ పరిణామం
- ఐదు రాష్ట్రాల నుండి పోలీసు బలగాలు
- అబూజ్ మడును మించిన స్థావరం కర్రెగుట్టలు
- ప్రజలను మోహరించిన మావోయిస్టుల
- కర్రెగుట్టలను దిగ్బంధించిన ఆక్టోపస్
- కర్రెగుట్టలపై కేంద్ర కమిటీ నాయకులు
- ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్న పౌర హక్కుల నేతలు

ఆఖరి యుద్ధానికి పోలీస్, మావోయిస్టులు కర్రె గుట్టలను వే దికగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా రెండు వర్గా లు మోహరించి ఉండడంతో ఎప్పుడేం జరుగుతుందో టె న్షన్ టెన్షన్‌గా ఉంది. కర్రెగుట్టల్లో మందుపాతరలు ఉ న్నట్లు మావోయిస్టులు ప్రకటించిన పది రోజుల తరువా త ఈ భారీ పరిణామం జరగడం సంచలనం రేకెత్తిస్తోం ది. మంగళవారం ఉ దయం నుండి పోలీసు బలగా లు ఐదు రాష్ట్రాల నుండి వేలాది సంఖ్యలో తరలివచ్చి గుట్ట ల చుట్టూ మోహరించి ఉన్నారు. అప్పటికే సమాచారం అందుకున్న పోలీసులు అక్కడి కి చేరుకోవడంతో నక్సలైట్లు కర్రె గుట్టపై ఉన్నా రా? లేరా? అనే దానిపై అన్ని రాష్ట్రాలు అలర్ట్ అ య్యాయి.



# మమ్మల్ని నిందించకండి

- పహల్గాం దాడిపై స్పందించిన పాక్
- జమ్ము కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడిపై స్పందించిన పొరుగు దేశం
- ఉగ్రదాడిలో పర్యాటకుల ప్రాణాలు కోల్పోవడం బాధాకరం
- మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేసిన పాక్
- అయితే దాడుల వెనుక తమ ప్రమేయం ఉందన్న వాదనను ఖండిస్తూ తీవ్ర వ్యాఖ్యలు

జమ్ము కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడిపై పొరుగు దేశం పాకిస్థాన్ స్పందించింది. ఉగ్రదాడిలో పర్యాటకుల ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొంటూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేసింది. అయితే దాడుల వెనుక తమ ప్రమేయం ఉ ందన్న వాదనను ఖండిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

అనంతనాగ్ జిల్లాలో జరిగిన దాడిలో పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఈ ఘటనపై మేం ఆందోళన చెందుతున్నాం. మృతుల కుటుంబాలకు మా సంతాపం తెలియజేస్తున్నాము. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాము అని పాక్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే అంతకు ముందు.. పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా అసిఫ్ పహల్గాం దాడిపై స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఆ కిరాతకులను వదలం

- భూగర్భంలో దాక్కున్నా పట్టుకుని శిక్షిస్తాం..
- హత్యా రాజకీయాలను సహించేది లేదు
- టీడీపీ నేత వీరయ్య హత్య కలచివేసింది: చంద్రబాబు..
- మృతుడి స్వగ్రామంలో నివాళి
- ప్రకాశం జిల్లా అమ్మనబ్రోలులో పర్యటన..
- అండగా ఉంటామని కుటుంబానికి భరోసా
- అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రులు, నేతలు..
- అన్ని కోణాల్లో ముమ్మరంగా కేసు దర్యాప్తు
- పోలీసుల అదుపులో వైసీపీ రౌడీషీటర్..
- పొన్నూరులో మరో ముగ్గురు

# చైనాపై సుంకాలు తగ్గుతాయ్

-కానీ సున్నాకు మాత్రం చేరవు: ట్రంప్



చైనాపై అధిక సుంకాలతో విరుచుకుపడి వాణిజ్య యుద్ధానికి తెరతీసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యూటర్న్ తీసుకున్నట్టుగా సంకేతాలిచ్చారు. చైనా ఉత్పత్తులపై విధించిన అధిక సుంకాలు గణనీయంగా తగ్గుతాయని, అయితే సున్నా మాత్రంకావని మంగళవారం వైట్ హౌస్‌లో ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికా విధించిన సుంకాలకు ప్రతీకారంగా చైనా సుంకాలు విధించడంతో ఆ దేశ ఉత్పత్తులపై అమెరికా సుంకాలు 145 శాతం మించాయి. ఈ నేపథ్యంలో "145 శాతం అనేది చాలా ఎక్కువ . అయితే అది అంత ఎక్కువగా ఉండదు... గణనీయంగా తగ్గుతుంది.

# పాక్ పై పంచ్

## సింధు జలాల ఒప్పందం నిలిపివేత

ఈ దాడికి పాల్పడినవారిని, అందుకు ప్రేరేపించినవారిని తీవ్రంగా శిక్షించేంతవరకూ విశ్రమించకూడదని సమావేశం నిర్ణయించింది. పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని త్రివిధ దళాలకు సూచించింది.

కాగా.. పహల్గాం ఉగ్రదాడిపై గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కూడా ఈ భేటీలో నిర్ణయించారు. సీసీఎస్ సమావేశం ముగిసిన అనంతరం.. అందులో తీసుకున్న కీలక నిర్ణయాల గురించి విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వెల్లడించారు.

ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో 1960లో కుదుర్చుకున్న సింధు జలాల ఒప్పందం అమలు నిలిపివేత. ఈ నిర్ణయంతో.. సింధు, దాని ఉపనదులైన జీలమ్, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నుంచి పాకిస్థాన్‌కు నీటి సరఫరాను ఆపేస్తారు. సీమాంతర ఉగ్రవాదానికి మద్దతును పాక్ విశ్వసనీయంగా, కచ్చితంగా నిలిపివేసేదాకా ఈ ఒప్పందం అమలు కాదని భారత్ ప్రకటించింది.

వాఘా–అట్టారీ వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్ తక్షణ మూసివేత. సరైన పత్రాలతో ఆ దారి గుండా ఇప్పటికే భారత్‌లోకి ప్రవేశించినవారు మే1లోపు అదే మార్గంలో వెళ్లిపోవాలని ఆదేశించింది.

సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాక్ జాతీయులకు భారత్‌లోకి ప్రవేశం నిషిద్ధం. ఇప్పటికే అలా వచ్చినవారి వీసాలు రద్దయిపోతాయి. ఈ మినహాయింపు కింద భారత్‌లో ఉన్న పాక్ జాతీయులందరూ 48 గంటల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాల్సి ఉంటుంది. న్యాయమూర్తులు, చట్టసభల సభ్యులు, సీనియర్ అధికారులు, వాణిజ్య ప్రముఖులు, పాత్రికేయులు, క్రీడా ప్రముఖులు.. ఇలా 24 కేటగిరీలకు చెందిన ప్రముఖులు సార్క్ దేశాల మధ్య వీసా రహిత ప్రయాణం చేసేందుకు వీలుగా 1992లో ఈ పథకాన్ని ప్రారంభించారు. దీని కింద.. ఆయా కేటగిరీలకు చెందిన ప్రముఖులకు వారి వారి దేశాలు ఏడాది వ్యాలిడిటీ ఉన్న ప్రత్యేక వీసా స్టికర్ ఇస్తాయి. ఆ స్టికర్ ఉంటే సార్క్ దేశాలకు వారు సంప్రదాయ వీసా లేకుండానే ఎన్నిసార్లయినా రావొచ్చు, పోవచ్చు.

పాకిస్థానీ హైకమిషన్‌లో ఉన్న రక్షణ, సైనిక, నౌకా దళ, వైమానిక దళ సలహాదారులందరినీ అవాంఛిత వ్యక్తులుగా (పర్సొనా నాన్ గ్రేటా) ప్రకటించింది. వారం రోజుల్లోగా వారంతా తమ దేశానికి తిరిగి వెళ్లిపోవాలని ఆదేశించింది. అలాగే.. ఇస్లామాబాద్‌లో ఉన్న భారత హైకమిషన్‌లోని రక్షణ, సైనిక, నౌకా దళ, వైమానిక దళ సలహాదారులందరినీ భారత్ ఉపసంహరించుకుంది. ఆ పోస్టులన్నీ రద్దు చేసింది.

రెండు దేశాల్లోని హైకమిషన్లలో సిబ్బంది సంఖ్యను 55 నుంచి 30కి తగ్గించింది. మే 1 నుంచి ఈ నిర్ణయం అమలు కానుంది.

# వాళ్లు పాకిస్థానీలే

దీంతో ఉగ్రదాడిలో పాకిస్థానీల పాత్రను నిర్ధారించారు. అయితే, ఉగ్రవాదులకు సహకరించిన స్థానికుల వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, దాడిలో పాల్గొన్న ఉగ్రవాదుల ఫొటో, ఊహాచిత్రాలను దర్యాప్తు సంస్థలు బుధవారం విడుదల చేశాయి. దర్యాప్తు సంస్థలు విడుదల చేసిన ఫొటోలో సాయుధులైన నలుగురు వ్యక్తులు ఉన్నారు. అలాగే, ఆసిఫ్ ఫౌజి, సులేమాన్ షా, అబు తాలా అనే ముగ్గురి ఊహాచిత్రాలను కూడా విడుదల చేశారు. ఈ ముగ్గురి వివరాలను తెలియజేసిన వారికి రూ.20 లక్షల చొప్పున రివార్డు ఇస్తామని ప్రకటించారు. ఉగ్రదాడి నుంచి ప్రాణాలతో బయటపడిన వారు చెప్పిన గుర్తులు ఆధారంగా ఈ ఊహాచిత్రాలు గీయించారు. ఇక, లష్కరే తాయిబా కమాండర్ సైఫుల్లా కసూరీ అలియాస్ ఖలీద్ ఈ దాడికి సూత్రధారి అని దర్యాప్తు సంస్థలు పేర్కొంటున్నాయి. కాగా, ఉగ్రవాదులు కశ్మీరులోకి ఎలా ప్రవేశించారు ? ఎంతకాలంగా కశ్మీరులో ఉన్నారు ? తదితర అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

**బాడీ కెమెరాల్లో దాడి రికార్డు !**

దాడికి పాల్పడిన ఉగ్రవాదులు బాడీ కెమెరాలు ఉపయోగించి దాడి మొత్తాన్ని రికార్డు చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. శరీరానికి లేదా తుపాకీలకు అమర్చిన కెమెరాల సాయంతో ఉగ్రవాదులు తాము చేసే దాడులను రికార్డు చేయడం ఇటీవల కాలంలో అధికమైందని జమ్మూకశ్మీర్ పోలీసు శాఖకు చెందిన ఓ అధికారి తెలిపారు. ఆయా వీడియోలను ఉగ్రవాదులు తర్వాత ప్రచారం కోసం వాడుకుంటున్నారని చెప్పారు.

**మృతులంతా పురుషులే**

భారత నేవీలో లెఫ్టినెంట్‌గా ఉన్న ఓ హరియాణా వాసి, అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్న కోల్‌కతా వాసి, విశాఖపట్నంకు చెందిన రిటైర్డు బ్యాంకు ఉద్యోగి, కర్ణాటకకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, తదితరులు పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి జాబితాలో ఉన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 26 మంది జాబితాను దర్యాప్తు సంస్థలు విడుదల చేశాయి. మృతుల్లో మహారాష్ట్రకు చెందిన వారు ఆరుగురు, గుజరాత్ వారు ముగ్గురు, కర్ణాటక వారు ముగ్గురు, పశ్చిమ బెంగాల్ వ్యక్తులు ఇద్దరు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్, ఒడిసా, మధ్యప్రదేశ్, పంజాబ్, బిహార్, ఉత్తరప్రదేశ్, కేరళ రాష్ట్రాలకు చెందిన వారు ఒక్కొక్కరు ఉన్నారు. వీరు కాక నేపాల్‌కు చెందిన ఓ వ్యక్తి, పహల్గాం స్థానికుడు కూడా మృతుల్లో ఉన్నారు. మృతులంతా పురుషులే కావడం గమనార్హం.

# ఆ కిరాతకులను వదలం

గత వైసీపీ ప్రభుత్వంలో హత్యా రాజకీయాలతో రాష్ట్రం వణికిపోయిందని, తమ ప్రభుత్వంలో ఆ తరహా చర్యలను సహించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. ప్రకాశం జిల్లాకు చెందిన టీడీపీ నాయకుడు, నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరిని కిరాతకంగా హత్య చేసిన వారిని వదిలిపెట్టబోమని, హంతకులు భూమిలో దాక్కున్నా పట్టుకుని శిక్షించి తీరుతామని అన్నారు. మంగళవారం రాత్రి ఒంగోలులో జరిగిన వీరయ్య చౌదరి దారుణ హత్యోదంతంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వీరయ్య స్వగ్రామమైన అమ్మనబ్రోలుకు బుధవారం చంద్రబాబు వెళ్లి, ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు. మృతుడి భార్య, కుమారుడు, ఇతర కుటుంబసభ్యులను పరామర్శించి, ఓదార్చారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. హత్యకు సంబంధించిన విషయాలను పోలీస్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్‌తో పాటు జిల్లాకు చెందిన ముఖ్య నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ కోసం వీరయ్యచౌదరి అహర్నిశలు పనిచేశారన్నారు. గత ఎన్నికలలో సంతనూతలపాడు, చీరాల నియోజకవర్గాలలో టీడీపీ గెలుపునకు విశేష కృషిచేసిన వీరయ్య హత్యకు గురికావడం కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయనను హత్య చేసిన తీరు చూస్తుంటే రాష్ట్రంలో ఇలాంటి క్రూరులు ఉన్నారా అని బాధ వేస్తోందన్నారు.

కూటమి ప్రభుత్వంలో ఇలాంటి హత్యా రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు బుధవారం మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో హెలికాప్టర్‌లో ప్రకాశం జిల్లాకు వచ్చారు. చదలవాడ సమీపంలోని హెలిప్యాడ్ వద్ద దిగి అక్కడి నుంచి కాన్వాయ్‌లో అమ్మనబ్రోలు వెళ్లారు. ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ ప్రాథమికంగా హత్యకు సంబంధించిన అంశాలను బస్సులో సీఎంకు వివరించారు. మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ స్వామి, జిల్లా నాయకులను కూడా సీఎం వాకబు చేశారు.

**అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రులు**

మంగళవారం రాత్రి ఒంగోలులో హత్యకు గురైన వీరయ్యచౌదరి మృతదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించారు. బుధవారం 12 గంటల ప్రాంతంలో పోస్టుమార్టం నిర్వహించి ఆయన స్వగ్రామమైన అమ్మనబ్రోలు తరలించారు. మంత్రులు వంగలపూడి అనిత, ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యేలు బీఎన్ విజయకుమార్, దామచర్ల జనార్దన్, అశోక్‌రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ తదితరులు ఆస్పత్రికి వచ్చారు. తొలుత ఎంపీ మాగుంట కార్యాలయంలో వారు భేటీ అయి వీరయ్య హత్య, తదనంతర పరిణామాలపై చర్చించారు. బుధవారం జరగాల్సిన డీఆర్సీ సమావేశాన్ని రద్దు చేసుకొని అమ్మనబ్రోలు వెళ్లి వీరయ్య అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంత్యక్రియల్లో వేలాది మంది టీడీపీ శ్రేణులు, అభిమానులు పాల్గొని వీడ్కోలు పలికారు.

**అన్ని కోణాల్లో విచారణ: హోంమంత్రి అనిత**

వీరయ్యచౌదరి హత్య కేసు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. ఆయనకు చెందిన బియ్యం, లిక్కర్, రియల్ ఎస్టేట్ వ్యవహారాలపై దృష్టిపెట్టారు. ఆ కోణంలో పలువురిని అదుపులోకి తీసుకున్నారు. వైసీపీకి చెందిన రౌడీషీటర్, రేషన్ బియ్యం మాఫియా డాన్‌గా పేరొందిన హతుడి బద్ధ వ్యతిరేకిని కూడా అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు బెంగళూరు, రామాయపట్నం తదితర ప్రాంతాల్లో వీరయ్యకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపార లావాదేవీల అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. వీరయ్య హత్యను టీడీపీ అధిష్ఠానం సీరియస్‌గా తీసుకున్న విషయం తెలిసిందే. మంగళవారం అర్ధరాత్రికే హోంమంత్రి అనిత ఒంగోలు వచ్చి బుధవారం సాయంత్రం వరకు ఉండి దర్యాప్తును సమీక్షించారు. దీంతో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. వీరయ్య రాజకీయ నాయకుడు అయినప్పటికీ వ్యాపార రంగంలో కూడా బాగా రాణించారు. ఈ నేపథ్యంలో ఆయన స్వగ్రామమైన అమ్మనబ్రోలులో వ్యతిరేకులుగా ఉన్న వారిని కూడా వివి?ధ కోణాల్లో పోలీసులు విచారించారు. నాగులుప్పలపాడు మండలంలో రాజకీయంగా వీరయ్యకు వ్యతిరేకంగా ఉన్న, వైసీపీకి చెందిన ఒక రౌడీషీటర్‌పై పోలీసులకు అనుమానాలు వ్యక్తమయ్యాయి. మంగళవారం రాత్రి నుంచి అతని కోసం గాలించగా, బుధవారం మధ్యాహ్నం పోలీసులకు అందుబాటులోకి వచ్చినట్లు తెలిసింది. వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే అండదండలతో రేషన్ బియ్యం మాఫియా డాన్‌గా ఉన్నారు. విదేశీ మద్యం అక్రమంగా తెప్పించి వ్యాపారం చేయడంలోనూ కీలకపాత్ర పోషించారు.

**పొన్నూరులో ముగ్గురు అదుపులోకి**

పొన్నూరు టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): టీడీపీ నాయకుడు వీరయ్య చౌదరి హత్యకేసులో ప్రకాశం జిల్లా పోలీసులు ముగ్గురు అనుమానితులను గుంటూరు జిల్లా పొన్నూరులో అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. వీరయ్య హంతకులను కఠినంగా శిక్షిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన కొద్ది సేపటికే వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు ప్రాంతానికి చెందిన గోపి, అమీర్, అశోక్ అనే ముగ్గురు యువకులను ఒంగోలు తరలించినట్లు తెలుస్తోంది. ఈ అనుమానితులు స్వయంగా హత్యలో పాల్గొన్నారా? లేక హత్య కేసు నిందితులకు సహకరించారా? అనే ఊహాగానాలు చెలరేగుతున్నాయి. వీరయ్య హత్య రేషన్ బియ్యం అక్రమ రవాణా మాఫియా నేపథ్యంలో జరిగిందనే అనుమానాలున్న నేపథ్యంలో పొన్నూరు రేషన్ మాఫియా పేరు మరోమారు చర్చనీయాంశమైంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పొన్నూరు పట్టణానికి చెందిన అంజి బర్ణబాసు అనే రేషన్ బియ్యం వ్యాపారి హత్య అప్పట్లో సంచలనంగా మారింది. ఈ హత్య కేసులో వైసీపీకి చెందిన కీలక నాయకులు ఉన్నారని హతుడి కుటుంబసభ్యులు ఆరోపించారు. కాగా చేబ్రోలు అర్బన్ పోలీసులు కూడా మరో ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తెలుస్తోంది. అందులో ఓ వ్యక్తి బర్ణబాసు హత్య కేసులో నిందితుడు కాగా, మరో వ్యక్తి చింటూ అని సమాచారం.

# టార్గెట్ హిడ్మా

ఎత్తైన కొండలతో విస్తృతమైన పరిధి లో విస్తరించిన కర్రె గుట్టలు అన్నివైపులా 70 నుండి 100 కిలోమీటర్ల దూరం వరకు విస్తరించి ఉ న్నాయి. మావోయిస్టు పార్టీలో మోస్ట్ వాంటెడ్ గా పేరుగాంచిన హిడ్మా స్వస్థలం చేరుకొని ఆశ్రయం పొందినట్లు తెలుస్తోంది. కర్రెగుట్టలపై సొరంగ మార్గంతో పాటు 500 నుండి 1000 మంది వరకు ఒక బండరాయి గుహలో ఉండేందుకు అనువుగా ఉంటుంది. కర్రెగుట్టలపై 500 ఎకరాల వరకు విస్తారంగా సమాన స్థాయిలో భూమి చదునుగా ఉంటుంది. పైగా గుట్ట నేరుగా ఎక్కడానికి అవకాశం లేకుండా ఒకటి రెండు చోట్ల నుండే గుట్ట పైకి వెళ్లాల్సి ఉంటుంది. అది కాకుండా గుట్టపైకి అడవుల నుండి వచ్చే రహస్య మార్గం కూడా ఉంది. ఆ మార్గం కొందరికే తెలిసి ఉండడంతో పోలీసు బలగాలు గుట్టపైకి నేరుగా చేరుకొనే ప్రయత్నం చేస్తే వారిని ఏకధాటిగా మట్టు పెట్టే అవకాశాలు మావోయిస్టులకు ఉంటుంది.

అబూజ్ మడును మించిన స్థావరం కర్రెగుట్టలు%

%చత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు ప్రధాన కేంద్ర స్థావరంగా అబూజ్మడ్ అడవులను భావించేవారు. దానికి భిన్నమైనదిగా కర్రె గుట్టలుగా ప్రస్తుతం భావిస్తున్నారు. కర్రె గుట్టలు ఎంతో సెక్యూరిటీ కలిగిన స్థావరంగా మావోయిస్టులు భావించడం వలన నేడు కర్రె గుట్టలపై మావోయిస్టులు ఉన్నట్లు తెలుస్తోంది. శత్రు దుర్భేద్యంగా ఉన్న కర్రె గుట్టలను ఛేదించడానికి గుట్టపైకి బలగాలు చెరుకోలేకపోతున్నట్లు తెలుస్తోంది. ఒకే మార్గం ద్వారా గుట్ట పైకి వెళ్లడానికి పోలీసులు జంకుతున్నారు. గుట్ట కింద నుండి పైకి వెళ్లాలంటే పైనుండి తూటాలు, బాంబుల వర్షం కురుస్తుందని పోలీస్ బలగాలు భావిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో కర్రెగుట్టలపై ఉన్న మావోయిస్టులను అంతమొందించడానికి అత్యధునికమైన డ్రోన్ కెమెరాలు, హెలికాప్టర్లను వినియోగిస్తున్నారు. పోలీస్ బలగాల వద్ద ఉన్న అధునాతన ఆయుధాలు, ఏ మేరకు ఉన్నాయో మావోయిస్టుల వద్ద కూడా ఆ స్థాయిలోనే అధునాతన ఆయుధాలు సమాచార వ్యవస్థ రాకెట్ లాంచర్లు, గ్రెనేడ్ బాంబులు, ఎకె 47 లాంటి రైఫిల్స్ ఉన్నాయి. హెలికాప్టర్ల ద్వారా దాడులు నిర్వహించే అవకాశం ఉంటే వాటిని నేరుగా కూల్చేందుకు కూడా మావోయిస్టులు వెనుకడుగు వేయని ధీమాతో ఉన్నారు. ఈ నేపథ్యంలో రెండు వర్గాలు కర్రెగుట్టలపై మోహరించి ఉండటం ఆందోళనకు గురిచేస్తోంది.

**ప్రజలను మోహరించిన మావోయిస్టులు**

%పోలీస్ బలగాలను ఎదుర్కోవడానికి ఆఖరి యుద్ధానికి మావోయిస్టులు సిద్ధమైనప్పటికీ ప్రభుత్వంతో చర్చలకు తెరలేపి ఈ యుద్ధాన్ని ఆపేందుకు మావోయిస్టులు ఆదివాసులను భారీ ఎత్తున కర్రెగుట్ట పైకి రప్పించినట్లు తెలుస్తోంది. గుట్ట కింది భాగంలో పోలీసు బలగాలు ఉండగా గుట్ట మధ్య భాగంలో చుట్టుపక్కల గ్రామాల ఆదివాసీ ప్రజలను మోహరించారు. గుట్టపైన మావోయిస్టు నక్సలైట్లు ఉండగా ఎలాంటి విపత్కర పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే పోలీసులు నేరుగా మావోయిస్టులపై దాడులకు దిగే సూచనలు కనిపిస్తే ప్రజలను అక్కడినుండి సురక్షిత ప్రాంతంలోకి తరలించి పోలీసుల పైకి నేరుగా ఎదురుదాడికి దిగేందుకు మావోయిస్టులు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

**కర్రెగుట్టలను దిగ్బంధించిన ఆక్టోపస్ %.**

%తెలంగాణ చత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలను ఆక్టోపస్ పోలీస్ బలగాలు దిగ్బందించారు. సోమవారం రాత్రి నుండి బుధవారం వరకు వేలాది సంఖ్యలో పోలీసు బలగాలు ఐదు రాష్ట్రాల నుండి తరలివచ్చి కర్రెగుట్టలను చుట్టుముట్టారు. గుట్టపైన మావోయిస్టులు భారీ ఎత్తున ఉన్నారన్న సమాచారం మేరకు వారిని నేరుగా అటాక్ చేసేందుకు పోలీసు బలగాలు చుట్టుముట్టారు. నక్సలైట్లు ఏ వైపు నుండి కూడా తప్పించుకోకుండా ఉండేందుకు గుట్ట చుట్టూ మోహరించి ఉండడం వల్ల ఎవరు కూడా తప్పించుకునే అవకాశాలు లేకుండా పోయాయి. దీనివల్ల మావోయిస్టులు క్లైమోర్ మైన్స్‌ను గుట్ట చుట్టూ పాతి పెట్టడం వల్ల పోలీసులు గుట్టపైకి వెళ్లలేని పరిస్థితులు ఉన్నాయి. మావోయిస్టులు భారీ ఎత్తున ఉన్నారన్న సమాచారం మేరకు తెలంగాణ, ఆంధ్ర, చత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన ప్రత్యేక పోలీస్ దళాలను ఆక్టోపస్ ఆధ్వర్యంలో కర్రె గుట్టలను చుట్టుముట్టడం అన్ని రాష్ట్రాల ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది.

**కర్రెగుట్టలపై కేంద్ర కమిటీ నాయకుల .**

%కర్రె గుట్టలపై మావోయిస్ట్ పార్టీకి చెందిన 14 మంది కేంద్ర కమిటీ నాయకులు, మోస్ట్ వాంటెడ్ హిడ్మా, వివిధ ప్రాంతాలకు చెందిన దళాల నాయకులు సభ్యులు 200 మంది వరకు మోహరించి ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు మావోయిస్ట్‌ల ఉనికిని కనిపెట్టి భారీ ఎత్తున తరలి రావడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. అందుకుగాను చత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వంతో చర్చలకు మావోయిస్టులు సుముఖత వ్యక్తం చేశారు. ఆ నేపథ్యంలో చత్తీస్‌గఢ్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించినప్పటికీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో రెండు వర్గాలు కాల్పులకు పాల్పడకుండా ఉండేందుకు మధ్యవర్తులుగా పౌర హక్కుల సంఘాలు ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారు.

మావోయిస్టులు చర్చలను కోరుకుంటున్నందున కర్రెగుట్టల వద్ద ఎలాంటి కాల్పులు, విధ్వంసం జరగకూడదని అలా జరిగితే వన్‌సైడ్ హింసను ఎత్తిచూపే అవకాశాలు ఉంటాయని, ఎట్టి పరిస్థితుల్లో ఎదుర్కొల్పులు మందుపాతరలు పేల్చడం లాంటిది చేయకూడదని కర్రగుట్టలో ఉన్న మావోయిస్టులకు ఆ పార్టీ అగ్ర నేతలు సూచించినట్లు తెలుస్తోంది. మావోయిస్టులు మాత్రం గుట్టల నుండి బయటపడేందుకు చుట్టూ ఉన్న గ్రామాల ఆదివాసీలను కర్రగుట్టల పైకి తీసుకొచ్చి గుట్ట మధ్యలో ఉంచినట్లు తెలుస్తోంది. పోలీసు బలగాలు నేరుగా మావోయిస్టులనుఅటాక్ చేయాలంటే మధ్యలో ఉన్న వేలాది మంది ఆదివాసీలను దాటుకొని గుట్టపైకి రావాల్సి ఉంటుంది. మూడంచల భద్రతతో కర్రెగుట్టలపై ఉన్న నక్సలైట్లు ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో తెలియని పరిస్థితి నెలకొంది.

**ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్న పౌర హక్కుల నేతలు**

%కర్రెగుట్టలపై మావోయిస్టులు ఉన్నారన్న సమాచారం మేరకు అక్టోపస్ దళాలు భారీ ఎత్తున మోహరించిన నేపథ్యంలో ఇరువర్గాల కాల్పులు జరగకూడదని శాంతి నెలకు నెలకొనాలని పౌర హక్కుల సంఘం కేంద్ర కమిటీ నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చలు జరుపుతున్నారు. బుధవారం మధ్యాహ్నం వరకు చత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం నుండి సానుకూల స్పందన వచ్చినప్పటికీ గంటలు గడిచినకొద్దీ పోలీస్ బలగాలు భారీ ఎత్తున పెరుగుతుండడంతో మావోయిస్టులు ప్రత్యామ్నాయ ఆలోచనలు చేస్తున్నారని తెలుస్తోంది. బుధవారం సాయంత్రం వరకు ఎలాంటి క్లారిటీ లేనందున మావోయిస్టు సైతం యుద్ధానికి సిద్ధమే ఉన్నట్టు తెలుస్తుంది.

అందుకుగాను భారీగా మోహరించిన బలగాలను ఎదుర్కొనేందుకు గుట్ట మధ్యలో ఉన్న ఆదివాసీలను తిరిగి పంపించేసి నేరుగా యుద్ధానికి దిగాలనే ఆలోచనకు కర్ర గుట్టపై ఉన్న మావోయిస్టులు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఎలాంటి నిర్ణయాలు వెలుపడతాయో బుధవారం రాత్రి ఎలాంటి విపత్కర పరిస్థితులు నెలకొంటాయి అనేది తెలియకుండా ఉంది. ఇదిలా ఉంటే కర్రగుట్ట ప్రాంతాన్ని పోలీసులు దిగ్బంధించడమేకాకుండా చుట్టుపక్కల గ్రామాలన్నీ పోలీసుల గుప్పిట్లోకి వెళ్లాయి. ఆదివాసీ గ్రామాల ప్రజలను ఇళ్లకే పరిమితం చేశారు. జనజీవనాన్ని స్తంభింప చేశారు. ఎటునుంచి పోలీసు బలగాలు వెళ్తున్నాయో ప్రజలకు అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి. చత్తీస్‌గఢ్ అడవుల గ్రామాలు పోలీస్ కబంధహస్తాల్లోకి పోయాయి.

# మమ్మల్ని నిందించకండి

దాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని.. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తామూ వ్యతిరేకిస్తామని ప్రకటించారు.

భారత్‌లో జమ్ము కశ్మీర్, ఛత్తీస్‌గఢ్, మణిపూర్ సహా దక్షిణ భారతంలోని పలు రాష్ట్రాల్లో తిరుగుబాట్లు నడుస్తున్నాయని.. బహుశా ఈ క్రమంలోనే పహల్గాం దాడి జరిగి ఉంటుందని, ఇందులో విదేశీ శక్తుల దాడి అయ్యి ఉండకపోవచ్చని ఓ స్థానిక న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వ్యాఖ్యానించారు. ప్రాథమిక హక్కులను కోల్పోయిన వ్యక్తులపై సైన్యం లేదంటే పోలీసులు దారుణాలకు పాల్పడుతుంటే.. పాకిస్తాన్‌ను నిందించడం అలవాటుగా మారిపోయింది. పహల్గాం దాడిలో.. మమ్మల్ని నిందించకండి'' అంటూ ఖ్వాజా అసిఫ్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై భారత్ స్పందించాల్సి ఉంది.

పహల్గాంలోని బైసరన్‌లో ఉగ్రదాడి చేసి పర్యాటకులను పొట్టనబెట్టుకున్న 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్ '.. కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత ఏర్పడిందే. తొలుత టీఆర్ఎఫ్ ఆన్‌లైన్‌లో కార్యకలాపాలు నడిపించింది. ఆపై లష్కరే తోయిబా వంటి పలు ఉగ్ర సంస్థ సభ్యులను తీసుకుని ఫిజికల్ గ్రూపుగా ఏర్పాటైంది.

2019లో ఏర్పాటైనప్పటి నుంచి టీఆర్ఎఫ్ దాడులకు దిగుతూ.. కశ్మీర్ ప్రాంతంలో ఉనికిని చాటుకోవాలని ప్రయత్నిస్తోంది. దీంతో 2023లో టీఆర్ఎఫ్‌ను ఉగ్రసంస్థల జాబితాలో భారత్ చేర్చింది. పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐనే టీఆర్ఎఫ్‌ను సృష్టించిందని భారత నిఘా వర్గాల సమాచారం. లష్కరే తోయిబా నుంచి ప్రపంచం దృష్టిని మళ్లించడానికి ఈ టీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేయించినట్లు చెబుతుంటారు.

# చైనాపై సుంకాలు తగ్గుతాయ్

కానీ సున్నా మాత్రం కాదు" అని ఓవల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా, చైనా మధ్య అధిక సుంకాలు రెండు ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్యాన్ని అడ్డుకున్నాయని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ అంతకు ముందు వ్యాఖ్యానించారు. దీని గురించి ప్రశ్నించిన సందర్భంగా ట్రంప్ పై విధంగా స్పందించారు. కాగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో తనకు మంచి సంబంధం ఉందని ట్రంప్ పేర్కొన్నారు. షీ చర్చలకు వస్తారన్న ఆశాభావాన్ని ట్రంప్ మరోసారి వ్యక్తం చేశారు. ఒప్పందం కోసం చైనా లేదా షీతో అమెరికా కఠినంగా వ్యవహరించబోతోందా, కొవిడ్ మహమ్మారి గురించి అధికారులు ప్రస్తావిస్తారా అని ప్రశ్నించగా.. లేదని ఆయన సమాధానమిచ్చారు. కానీ వారు చివరకు ఒక ఒప్పందం కుదుర్చుకోవాలన్నారు.

# ఉగ్రవాద సంస్థలను ఉక్కుపాదంతో అణచివేయాలి! : స్టాలిన్



**విల్లివాకం న్యూస్:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో మంగళవారం ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది పర్యాటకులు మరణించారు. ఈ ఘటనను ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అసెంబ్లీలో ఖండించారు. ఉగ్రవాదుల దాడిలో పర్యాటకులు మరణించారనే వార్త తీవ్ర దిగ్భ్రాంతిని, దుఃఖాన్ని కలిగించింది. దాడికి తామే బాధ్యులమని ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. జమ్మూలో నెలకొన్న విపత్కర పరిస్థితికి ఇదో ఉదాహరణ. కాశ్మీర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసి బాధిత కుటుంబాలకు తగిన సహాయం అందించాలని ఆదేశించాను. భారత ప్రజాస్వామ్యంలో అమాయక ప్రజలపై దాడులకు స్థానం లేదు. ఉగ్రవాద సంస్థలను ఉక్కుపాదంతో అణచివేయాలి. ఉగ్రదాడిలో నష్టపోయిన తమిళులకు తగిన చికిత్స అందించి రాష్ట్రానికి తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించాను.

# పోలీసులు చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం



**విల్లివాకం న్యూస్:** మంత్రి పొన్ముడి వివాదాస్పద ప్రసంగానికి సంబంధించిన కేసు బుధవారం జస్టిస్ ఆనంద్ వెంకటేష్ ఎదుట విచారణకు వచ్చింది. ఆ సమయంలో తమిళనాడు ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది విల్సన్ మాట్లాడుతూ.. ఈ విషయమై హైకోర్టు మదురై బెంచ్ సెషన్‌లో కేసు దాఖలయ్యిందని, ఆ కేసులో మెరిట్ లేనందున మంత్రిపై వచ్చిన ఫిర్యాదును మూసివేసినట్లు మదురై సెషన్ అంగీకరించిందని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. తమిళనాడులోని ప్రధాన మతాలైన శైవ, వైష్ణవ మతాలను కించపరుస్తూ మంత్రి పొన్ముడి చేసిన వ్యాఖ్యలు ఇరు మతాల వారిని బాధించాయని అన్నారు. మంత్రి పొన్ముడి ప్రసంగం ద్వేషపూరిత ప్రసంగాల పరిధిలోకి వస్తుంది. ఈ ప్రసంగం కారణంగా ఆయనను పార్టీ నుంచి తొలగించారు. అయితే ఈ ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని పోలీసులు చెబుతున్నారు. సుప్రీంకోర్టు ఆదేశం ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం అని న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు.

# ఉత్తమ మార్కులు సాధించిన సత్యసాయి హై స్కూల్ విద్యార్థులు




**మదనపల్లె, న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాలలో మదనపల్లె పట్టణం, ప్రశాంత్ నగర్ నందు ఉన్న సత్యసాయి హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. లోహిత్ రెడ్డి 578 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా, సౌరిష్ 558, నవీన్ 544, ఊహ 536, భువనశ్రీ 530, అక్షిత్ 504 మార్కులతో సత్తా చాటారు. కరస్పాండెంట్ వెంకటరెడ్డి విద్యార్థులను అభినందించి మిఠాయిలు తినిపించారు. అనంతరం జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ఆశీర్వదించారు. వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 25 నుంచి వేసవి సెలవులు



**విల్లివాకం న్యూస్:** తమిళనాడులో వేసవి సెలవుల అనంతరం జూన్ 2న పాఠశాలలు తెరవనున్నట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తెలిపారు. ఈ మేరకు ప్రచురించిన సర్క్యులర్‌లో "తమిళనాడులో 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు 24న తుది పరీక్ష పూర్తయి, 25 నుంచి వేసవి సెలవులు ప్రారంభమవుతాయి. జవాబు పత్రాలను సరిచేసి పరీక్ష ఫలితాలను ప్రచురించే పని చేస్తున్న ఉపాధ్యాయులకు 30వ తేదీ చివరి పనిదినం.

# అమిత్ షా రాజీనామా డిమాండ్ పై నయనార్ నాగేంద్రన్ ఖండన



**విల్లివాకం న్యూస్:** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడికి బాధ్యత వహించి అమిత్ షా రాజీనామా చేయాలని కోరడాన్ని నయనార్ నాగేంద్రన్ ఖండించారు. పహల్గామ్ ఉగ్రదాడి గురించి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయన్నార్ నాగేంద్రన్ తన ఎక్స్ సైట్ పేజీలో ఇలా అన్నారు దేశ సమైక్యత కోసం అందరూ ఏకం కావాల్సిన ఎమర్జెన్సీలో కూడా రాజకీయమా? కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో అమాయక పౌరులపై హత్యాకాండకు దిగిన అమానవీయ ఉగ్రవాదుల హింసను నేను ఖండిస్తున్నాను. టూరిజం కోసం కాశ్మీర్‌కు వెళ్లిన మన ప్రజలపై జరిగిన పిరికిపంద క్రూరమైన దాడికి యావత్ దేశం మేల్కొని తన ఖండనను, వేదనను నమోదు చేస్తోంది.

# అమిత్ షా రాజీనామా చేయాలి! : తిరుమావళవన్



**విల్లివాకం న్యూస్:** ఉగ్రవాద దాడికి బాధ్యత వహించి అమిత్ షా రాజీనామా చేయాలని విడుదలై చిరుతైగల్ కట్చి అధ్యక్షుడు తిరుమావళవన్ అన్నారు. చెన్నై విమానాశ్రయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాశ్మీర్‌లో జరిగిన దారుణం పెద్ద దిగ్భ్రాంతి కలిగించిందని.. ఇంటెలిజెన్స్ వైఫల్యాన్ని ఈ ఘటన ధృవీకరిస్తోందన్నారు. అక్కడ ఉగ్రవాదం లేదని.. పర్యాటకులు స్వేచ్ఛగా ప్రయాణించవచ్చని బీజేపీ పేర్కొంది. ప్రభుత్వ వాదనలను నమ్మిన ప్రజలు నేడు ఊచకోతకు గురవుతున్నారు. కాబట్టి దాడికి బాధ్యత వహించి హోంమంత్రి అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలి" అని తిరుమావళవన్ అన్నారు. హఫీజ్ సయీద్‌కు చెందిన లష్కరే తోయిబా (ఎల్ఇటి)కి చెందిన రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్ఎఫ్) ఈ దాడికి బాధ్యత వహించింది.

# పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి



**వేలూరు న్యూస్:** కాట్పాడిలో పరిశ్రమల స్థాపనకు వ్యాపారులు ముందుకు రావాలని మంత్రి దురైమురుగన్ అన్నారు.. వేలూరు జిల్లా కాట్పాడి గాంధీనగర్ లో పద్మని షవర్ సొల్యూషన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఎండీ కలైఅరసన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్య అథిదిగా హాజరైన మంత్రి దురై మురుగన్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపి కదీర్‌ఆనంద్, ఎమ్మెల్యే నందకుమార్, వీఐటీ యూనివర్శిటీ ఉపాధ్యక్షులు శంకర్ విశ్వనాథన్, సన్బీమ్ పాఠశాల చైర్మన్ డాక్టర్ హరిగోపాలన్,కార్పొరేషన్ మొదటి జోన్ చైర్మన్ పుష్పలత, పారిశ్రామిక వేత్తలు, వివిధ రాజకీయ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వేలూరులో వెండర్ డైమండ్స్ రెండవ బ్రాంచ్ ప్రారంభం



**వేలూరు:** వేలూరు అన్నా రోడ్డులో ని ఎం ఎం డి కాంప్లెక్స్ లో వండర్ డైమండ్స్ రెండవ బ్రాంచ్ ప్రారంభోత్సవం బుధవారం ఉదయం జరిగింది ఇందులో శ్రీపురం బంగారు గుడి నారాయణి ఆసుపత్రి , పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బాలాజీ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఇందులో ఐరా వెన్సర్స్ సంస్థ ఫౌండర సీఈవో డాక్టర్ దినేష్ శంకర్, సురేష్ బాబు, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష అంశం - అన్నాడీఎంకే సభ్యులు అసెంబ్లీలో తీవ్ర గందరగోళం



**అన్నానగర్ న్యూస్:** 7.5% రిజర్వేషన్లతో అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ విద్యార్థుల ఫీజులపై దృష్టి సారించే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ జరిగింది. 7.5% రిజర్వేషన్లకు సంబంధించి తీసుకువచ్చిన శ్రద్ధాకర్షణ తీర్మానంపై అన్నాడీఎంకే సభ్యులు చర్చ నిర్వహించారు. నీట్ పరీక్ష సమస్య ప్రజలను అసౌకర్యానికి గురి చేస్తుందనే ఉద్దేశ్యంతో మీరు 7.5% రిజర్వేషన్లు తీసుకువచ్చారని సుబ్రమణియన్ అన్నారు. దీనిని అన్నాడీఎంకే తీవ్రంగా వ్యతిరేకించింది. మంత్రి ఎం. సుబ్రమణియన్ తప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపిస్తూ వారు అల్లర్లకు పాల్పడ్డారు. మంత్రి మా సుబ్రమణియన్ ప్రసంగాన్ని సభ మినిట్స్ నుంచి తొలగించాలని ఏఐఏడీఎంకే కోరింది. వారు పట్టుబట్టారు.

# టిడిపి మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ నాయుడు భౌతికకాయానికి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ నివాళి

-టిడిపి జెండా కప్పి స్వయంగా పాడే మోసిన ఎమ్మెల్యే
-ధనుంజయ నాయుడు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం
-టిడిపి ఒక మంచి నాయకుడిని కోల్పోవడం భాధాకరం



రోడ్డు ప్రమాదంలో టీడీపీ మాజీ వైస్ ఎంపిపి ధనుంజయ నాయుడు మృతి పట్ల పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న మురళీమోహన్, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సిఆర్.రాజన్ , మరియు మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ఐరాల మండలం, నాంపల్లె గ్రామానికి చేరుకుని ధనుంజయ నాయుడు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. భాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం తెలిపారు. అనంతరం ధనుంజయ భౌతికకాయానికి గౌరవంగా తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను గుర్తు చేసుకున్నారు. అనంతరం ధనుంజయ నాయుడు అంతిమ యాత్రలో పాల్గొన్న మురళీమోహన్ స్వయంగా పాడేను మోసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ నాయుడు మృతి పార్టీకి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రాజకీయ జీవితంలో తెలుగుదేశం పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావం, ప్రజా సేవలు చిరస్మరణీయం అని అన్నారు. ధనుంజయ నాయుడు కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియూసీ కార్యదర్శి యువరాజుల నాయుడు, ఐరాల మండల టిడిపి అధ్యక్షులు గిరిధర్ బాబు, చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ మరియు జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గత 30 సంవత్సరాల పోరాటంతో మాదిగల ఆకాంక్ష నెరవేరింది

-ఎస్సీ వర్గీకరణ విజయసారథి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం
-ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సంబరాలు




ఎస్సీ షెడ్యూల్ కులాల వర్గీకరణ అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసిన సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత మహాజన నేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఈఎఫ్ జిల్లా నాయకులు టీచర్ కొఠారి ప్రభాకర్ మాదిగ అన్నదానం చేశారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నల్లమడుగుల రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నీరుకొండ హరి మాదిగ మారేపల్లి శ్రీధర్ మాదిగ ఆధ్వర్యంలో ఐరాల మండలం అంబేద్కర్ విగ్రహం వద్ద విజయ సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి సంగీతం అనిల్ కుమార్ మాదిగ లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులు అర్పించిన అనంతరం మహాజననేత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహా జననేత మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాట ఫలితమే నేడు వర్గీకరణ జరిగిందని ఈ వర్గీకరణ అములుతో మాదిగ జాతి అమరవీరులకు అంకితం అవుతుందని కొనియాడారు ఎప్పటికీ మందకృష్ణ మాదిగ కు యావత్ జాతి రుణపడి ఉంటుందని తెలిపారు ఈ వర్గీకరణ అమలుతో ఎవరికి ఎటువంటి నష్టం జరగదని మొత్తం షెడ్యూల్ కులాలకు ఎస్సి 59 ఉప కులాల ప్రజలకు మొత్తము 15 శాతము రిజర్వేషన్ ఉండగా అందులో వారి వారి జనాభా దామాస ప్రకారం గ్రూప్1 రెల్లి ఉపకులాలకు 1 శాతం, గ్రూప్ 2 మాదిగ ఉప కులాలకు 6.5 శాతము, గ్రూప్ 3 మాల ఉప కులాలకు 7.5 శాతముగా వర్గీకరించి రెండు మూడు గ్రూపుల్లో 0.5 శాతము ఉన్నందున దీన్ని సర్దుబాటు చేసేందుకు కేంద్రం అమలు చేస్తుందని దీంతో ఎవరికీ ఎటువంటి నష్టం లేదని అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నీరుకొండ ప్రకాష్ మాదిగ ఎమ్మార్పీఎస్ పూతలపట్టు నియోజకవర్గ నాయకులు తగిర్ రాజేష్ మాదిగ కారుమంచి గణపతి,రోడ్డు గోవర్ధన్,నల్లమడుగు యువరాజ్ మరియు నాగంవాండ్లపల్లె ఎండబ్ల్యూ గ్రామస్తులు,రంగమ్మ చెరువు ఎండబ్ల్యూ ,గ్రామస్తులు నీరుకొండ చలపతి మాదిగ సంగీతం రాకేష్ మాదిగ తగిర్ నాగరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# టాస్మాక్ అవినీతి కేసు - ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులను వ్యతిరేకిస్తూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేయబడింది

**గిండి న్యూస్:** గత నెల 6 నుండి 8 వరకు టాస్మాక్ ప్రధాన కార్యాలయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జరిపిన దాడులు చట్టవిరుద్ధమని ప్రకటించాలని కోరుతూ టాస్మాక్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు తమిళనాడు ప్రభుత్వం తరపున చెన్నై హైకోర్టులో కేసు దాఖలు చేయబడింది. ఈ కేసును న్యాయమూర్తులు ఎస్.ఎం.సుబ్రమణ్యం విచారిస్తున్నారు. కె. రాజశేఖర్ ఈ కేసు విచారణ సందర్భంగా, అడ్వకేట్ జనరల్ తమిళనాడు ప్రభుత్వం తరపున రామన్, టాస్మాక్ తరపున సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి హాజరయ్యారు. వారు తమ వాదనలో, "ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం పారదర్శకత యొక్క ఇమేజ్‌ను సృష్టించి, దాని వెనుక దాక్కుంటుంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం తనిఖీలు ఎందుకు నిర్వహిస్తుందో వివరించాలి" అని అన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ చర్యలు టాస్మాక్ ప్రతిష్టను ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చాయి. 2007 మరియు 2021 మధ్య జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమాలపై దర్యాప్తు ప్రారంభించినట్లుగా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇటీవలే తన అవగాహనకు వచ్చింది. "ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు పేరుతో మహిళా అధికారులను మరియు ఇతరులను వేధించారు" అని వారు అన్నారు. అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తరపున హాజరైన వాదించిన రాజు మాట్లాడుతూ, 'రాష్ట్ర పోలీసులు నమోదు చేసిన లంచం కేసుల ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు నిర్వహించింది. అక్రమ డబ్బు బదిలీలు జరిగాయని భావిస్తే ఎన్‌ఫోర్స్‌మెంట్



డైరెక్టరేట్ దర్యాప్తు నిర్వహించవచ్చు. కొంతమంది %జూజూహీూజ% ఉద్యోగులు అక్రమ డబ్బు బదిలీలకు పాల్పడుతున్నారని సమాచారం అందడంతో %జూజూహీూజ% కార్యాలయంలో దాడి జరిగింది. "టాస్మాక్ కుంభకోణం ద్వారా వెయ్యి కోట్ల రూపాయలకు పైగా అక్రమ నగదు బదిలీలు జరిగాయని దర్యాప్తులో వెల్లడైంది" అని ఆయన వాదించారు. ఈ కేసు తుది విచారణ కోసం న్యాయమూర్తుల ముందుకు వచ్చింది. %జూజూహీూజ% తరపున సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ వాదించారు. 'ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి తనిఖీలు నిర్వహించే అధికార పరిధి లేదు' అని ఆయన అన్నారు. భారీ స్కామ్ జరిగిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎలా చెప్పగలదు? అతను వాదించాడు. దీనికి వ్యతిరేకంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం వాదించింది. అన్ని వైపుల వాదనలు ముగిసిన తర్వాత నేడు తీర్పు వెలువరిస్తామని న్యాయమూర్తులు ప్రకటించారు. దీని ప్రకారం, ఈ కేసులో న్యాయమూర్తులు తమ తీర్పును వెలువరించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులకు వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన కేసును న్యాయమూర్తులు కొట్టివేస్తూ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తుకు ఎటువంటి అడ్డంకులు లేవని పేర్కొన్నారు. న్యాయమూర్తులు తమ తీర్పులో దేశ ఆర్థికాభివృద్ధి లక్షలాది మంది ప్రజల ఆర్థిక హక్కులపై ఆధారపడి ఉంటుంది. ఇందులో మోసం జరిగితే, అది గమనించకుండా ఉండలేము. ఇటువంటి ఆర్థిక మోసాల కేసులు దేశ ఆర్థిక వృద్ధిపై భారీ ప్రభావాన్ని చూపుతాయి. ఈ కేసులో, రాజకీయ కక్ష సాధింపు కారణంగా ఈ దాడులు జరుగుతున్నాయని పిటిషనర్లు పేర్కొన్నారు. కానీ రాజకీయాల విషయానికొస్తే, 'ఎ' పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, వారు పార్టీ 'బి'పై చర్య తీసుకుంటారు. 'బి' పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, వారు పార్టీ 'ఎ' పై చర్య తీసుకుంటారు. కోర్టు దీనిని విస్మరించకూడదు. ఆరోపణను సమర్థించే ఆధారాలు ఉంటేనే కోర్టు దానిని పరిగణనలోకి తీసుకుంటుంది. ఈ కేసు విషయానికొస్తే, అభియోగాలకు మద్దతు ఇచ్చే ఆధారాలు ఉన్నందున ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలను చట్టవిరుద్ధంగా ప్రకటించలేదు. %జూజూహీూజ% మేనేజింగ్ డైరెక్టర్ మరియు తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన ఈ కేసును మేము కొట్టివేస్తున్నాము. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నిర్వహించిన తనిఖీ ఆధారంగా తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చనీ న్యాయమూర్తులు తీర్పులో తెలిపారు.

# ఢిల్లీలో తమిళుల ఇళ్ల కూల్చివేతకు బీజేపీ యత్నం: సిపిఎం నిరసన



**తిరువొత్తియూర్ న్యూస్:**
ఢిల్లీలోని జంగ్‌పురా మద్రాసీ క్యాంప్‌లో మూడు తరాలుగా నివసిస్తున్న తమిళులను బయటకు పంపి వారి ఇళ్లను కూల్చివేయాలని బీజేపీ నేతృత్వంలోని ఢిల్లీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనికి వ్యతిరేకంగా ప్రజలు తీవ్రంగా పోరాడుతున్నారని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్టు) నాయకులు తెలిపారు. మద్రాసీ క్యాంప్ ప్రాంతంలో తమిళనాడు రాష్ట్రంలోని తిరువణ్ణామలై, విల్లుపురం, కళ్లకురిచ్చి, ఉలుందూర్‌పేట ప్రాంతాల నుండి వలస వచ్చిన ప్రజలు 50-60 సంవత్సరాలుగా నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది శ్రామిక వర్గానికి చెందినవారు. వీరి జీవనాధారాలు ఇంటి పనులు, వీధి వ్యాపారం మొదలైనవే. ఇళ్ల కూల్చివేతను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ, సిపిఎం తిరువొత్తియూర్ నార్త్ ఏరియా కమిటీ నేతృత్వంలో ఎర్నావూర్ బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం ఏరియా కార్యదర్శి ఎస్. కత్తిర్‌వేల్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్. పాకియం, తిరువొత్తియూర్ జనరల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.ఆర్. ముత్తుసామి, కమిటీ సభ్యుడు అలమేల్ సురేష్‌బాబు, శాఖ కార్యదర్శి ధనలక్ష్మి ఆరుముగం, రామసామి పాల్గొన్నారు.

# తంజావూరు పెద్ద ఆలయంలో బుధవారం చితిరై పండుగ ధ్వజారోహణం: 7న రథోత్సవం



**అన్నానగర్ న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాత తంజావూరు మహా ఆలయాన్ని రాజరాజ చోళ చక్రవర్తి నిర్మించాడు. తమిళనాడులోని వివిధ జిల్లాలు, ఇతర రాష్ట్రాలు మరియు విదేశాల నుండి కూడా వేలాది మంది పర్యాటకులు మరియు భక్తులు ప్రతిరోజూ నిర్మాణ కళలో రాణించే ఈ ఆలయాన్ని సందర్శిస్తారు. ఇంకా, వివిధ ప్రత్యేకతలను కలిగి ఉన్న ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం 18 రోజుల పాటు చితిరై పండుగను చాలా వైభవంగా జరుపుకుంటారు. ఆ ప్రకారంగా, ఈ సంవత్సరం వేడుక బుధవారం ఉదయం ధ్వజారోహణంతో ప్రారంభమైంది. ముందుగా, చంద్రశేఖర్ ప్రత్యేక దుస్తులు ధరించి, పంచమూర్తి విగ్రహంతో ధ్వజస్తంభం ముందు నిలబడ్డాడు. అనంతరం ధ్వజ వృక్షానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, శుభ వాయిద్యాల ధ్వనులతో ధ్వజాన్ని ఎగురవేశారు. ముందుగా పంచమూర్తిలను ధ్వజ వృక్షం ముందు ప్రత్యేకంగా అలంకరించి, దీపారాధన కోసం పల్లకిపై ఆలయ ప్రాంగణానికి తీసుకువచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శనం చేసుకున్నారు. ఈ ఉత్సవంలో మొదటి రోజు అయిన నిన్న సాయంత్రం 6.30 గంటలకు పంచమూర్తి పడికట్టలో ఊరేగింపు బయలుదేరింది. 2వ రోజు గురువారం ఉదయం 8 గంటలకు పల్లకిలో గణేశుడి నిష్క్రమణ జరుగుతుంది. సాయంత్రం 6.30 గంటలకు సింహ వాహనంలో గణేశుడి నిష్క్రమణ జరుగుతుంది. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వివిధ కార్యక్రమాలు జరుగుతాయి. ఈ ఉత్సవంలో ప్రధాన ఘట్టమైన రథోత్సవం వచ్చే నెల (మే) 7వ తేదీన జరగనుంది. తీర్థవారి ఉత్సవం పండుగ చివరి రోజు, 10వ తేదీన జరుగుతుంది మరియు సాయంత్రం, పంచమూర్తిలను వెండి వృషభ రథాలపై బయటకు తీసుకువెళతారు. ఆ రోజు సాయంత్రం జెండా అవనతం చేసే కార్యక్రమంతో వేడుక ముగుస్తుంది.

## మంత్రి రాజకన్నప్పన్ రూ.1000 అందించాలని ఆదేశించారు. పాల ఉత్పత్తిదారులకు 6,000 కోట్ల రుణం



**గిండి న్యూస్:** పాపిరెడ్డిపట్టి ఎమ్మెల్యే గోవిందస్వామి మాట్లాడుతూ అన్నాడీఎంకే హయాంలో ఉచితంగా పాడి ఆవులను అందించామని అన్నారు. తమిళనాడులో పాల సేకరణ ప్రస్తుతం తగ్గింది. పాల సేకరణను పెంచడంపై మరింత శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. దీనికి స్పందించిన పాడి పరిశ్రమ మంత్రి రాజకన్నప్పన్, "ఏఐఏడీఎంకే హయాంలో కేవలం 23 లక్షల లీటర్ల పాలు మాత్రమే సేకరించారు. ప్రస్తుతం 34 లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేస్తున్నారు. మే, జూన్ వేసవి నెలల్లో పాల ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. అయితే, రోజుకు అదనంగా 4.15 లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేస్తున్నారు" అని అన్నారు. పాల ఉత్పత్తిదారులకు రూ.6,000 కోట్ల రుణాలు అందించాలని ఉత్తర్వులు జారీ చేశారు. మొదటి దశలో, 2,000 కోట్లు అందించబడ్డాయి, మరియు మేము పాడి ఆవులను అందించడం ద్వారా మరియు రుణాలు తీసుకోవడం ద్వారా పాలను ఉత్పత్తి చేస్తున్నాము. ఈ వాతావరణంలో కూడా, ఇతర రాష్ట్రాల్లో లీటరు పాలు రూ.56కి అమ్ముడవుతున్నాయి. "తమిళనాడులో దీనిని రూ.40కి అమ్ముతున్నారు" అని ఆయన అన్నారు.

# పొన్నేరిలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**- విద్యార్థులకు బహుమతుల పంపిణీ**



**పొన్నేరి న్యూస్:**
పొన్నేరిలోని సబ్‌స్టేషన్ ప్రాంగణంలో విద్యుత్ ఉద్యోగుల తరపున అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సిఐటియు ప్రాజెక్ట్ అధ్యక్షుడు కతిరేసన్, అసోసియేషన్ కార్యదర్శి కన్నియప్పన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, విద్యార్థులకు విద్యా పరికరాలు బహుమతులుగా అందించారు. నృత్యాలు, పాటలతో ప్రారంభమైన ఈ వేడుకలో చెన్నై నార్త్ చీఫ్ ఇంజనీర్ సహాయరాజ్, అధికారులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరై, అనంతరం భోజన విందుతో కార్యక్రమం ముగిసింది.

# పదవతరగతి పరీక్షా ఫలితాల్లో బాలుర గురుకుల పాఠశాల హవా

**-మండల టాపర్గా బాలుర గురుకుల విద్యార్థి ఉదయ్ కుమార్**





పదవతరగతి పరీక్ష ఫలితాల్లో మండల టాపరుగా తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ జడ్పీ,గురుకుల పాఠశాలలకు సంబంధించి జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల నిలిచింది. బుధవారం వెలువడిన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల చెందిన విద్యార్థి జె ఉదయ్ కుమార్ 580 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచారు. ద్వితీయ స్థానంలో కూడా బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి బెన్వార్ బాబు 573 మార్కులు సాధించగా,అదే గురుకుల పాఠశాల చెందిన విద్యార్థి జస్వంత్ 572 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచినట్టు స్థానిక జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ పాఠశాలలో 86 శాతం ఉత్తీర్ణత సాధించారు.పదవ తరగతి పరీక్షలు 70 మంది రాయగా 60 మంది ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ఫలితాలతో హవా కొనసాగించారు. అలాగే అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో 89 శాతం ఉత్తీర్ణత సాధించగా 81 మంది విద్యార్థులకు గాను 72 మంది ఉత్తీర్ణులు అయ్యారు. ఈ కళాశాలలో 559 మార్కులతో విద్యార్థి సౌజన్య మొదటి స్థానంలో నిలవగా,529 మార్కులతో విద్యార్థి బేషిత రెండో స్థానంలో,విద్యార్థి లికిత 528 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 51 శాతం ఉత్తీర్ణత సాధించగా 88 మంది విద్యార్థులకు 45 మంది ఉత్తీర్ణులయ్యారు. 560 మార్కులతో విద్యార్థి పావని మొదటి స్థానం నిలిచారు.

జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 17 మంది విద్యార్థులకు 13 మంది ఉత్తీర్ణులయ్యారు. 517 మార్కులతో విద్యార్థి జనాని మొదటి స్థానం సాధించారు. ఈ పాఠశాలలో 76 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇరుగుళం జడ్పీ హైస్కూల్లో 45 శాతం ఉత్తీర్ణత సాధించగా, 571 మార్కులతో విద్యార్థి నందిని మొదటి స్థానంలో,568 మార్కులతో విద్యార్థి ప్రత్యూష ద్వితీయ స్థానం,513 మార్కులతో విద్యార్థి శైలజ తృతీయ స్థానాన్ని సాధించారు. మదనంబేడు జడ్పీ హైస్కూల్లో 52 శాతం సాధించగా 81 మంది విద్యార్థులు గాను 39 మంది ఉత్తీర్ణులయ్యారు. 560 మార్కులతో విద్యార్థి లేక మొదటి స్థానం సాధించారు.

దాసుకుప్పం జడ్పీ హైస్కూల్లో 24 శాతం ఉత్తీర్ణ సాధించగా, 481 మార్కులతో విద్యార్థి గౌతమన్ మొదటి స్థానంలో నిలిచారు. రాజగోపాలపురం జడ్పీ హైస్కూల్లో 80 శాతం ఉత్తీర్ణత సాధించగా,484 మార్కులతో విద్యార్థి పూజ మొదటి స్థానంలో,468 మార్కులతో విద్యార్థి అనుష్క ద్వితీయ స్థానం,456 మార్కులతో విద్యార్థి భవిత తృతీయ స్థానాన్ని సాధించారు. మదనపాలెం జడ్పీ హైస్కూల్లో 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. 555మార్కులతో విద్యార్థి జోష్ణ మొదటి స్థానం సాధించారు.

పుదుకుప్పం తమిళ జడ్పీ హైస్కూల్లో 80 శాతం ఉత్తీర్ణత సాధించగా,503 మార్కులతో విద్యార్థి దత్తిక మొదటి స్థానంలో నిలిచారు. పీవీ పురం జడ్పీ హైస్కూల్లో 60 శాతం ఉత్తీర్ణత సాధించగా, 519 మార్కులతో విద్యార్థి గాయత్రి మొదటి స్థానంలో, 500 మార్కులతో విద్యార్థి సవిత రెండవ స్థానంలో, 480 మార్కులతో విద్యార్థి శరత్ తృతీయ స్థానాన్ని సాధించారు. కాగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి మండల స్థాయిలో 64 ఉత్తీర్ణత సాధించినట్లు స్థానిక ఎంఈఓ రవి పేర్కొన్నారు. 504 మంది పరీక్షలు రాయగా 323 మంది ఉత్తీర్ణత సాధించినట్లు సాధించినట్లు ఆయన చెప్పారు.

ఇక ప్రైవేటు పాఠశాల సంబంధించి పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో స్థానిక మాస్టర్ స్కూల్ హవా కొనసాగింది. ఈ పాఠశాలలో విద్యార్థి లోహిత్ 587 మార్కులతో మండల టాపర్ నిలిచారు. అలాగే ద్వితీయ స్థానంలో తేజాసాయవికాస్ 580 మార్కులతో,తృతీయ స్థానంలో మిత్రవింద 578 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు.

